

తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

గురువారం 11 - సెప్టెంబర్ - 2025



# ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు

**ఆత్రేయపురం , సెప్టెంబర్ 10 , ( ప్రభాతవార్త ) :**

స్వయంభూ క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ స్వామివారి ఆలయానికి బుధవారం భక్తులు పోటేత్తారు. ఐదు బుధవారాలు, ఐదు ప్రదక్షిణలు, స్వామిగా భక్తుల కోర్కెలు తీర్చే స్వామిగా వెలుగొందుతున్న శ్రీ స్వామివారిని భారీ సంఖ్యలో భక్తులు దర్శించుకుని అన్నప్రసాదాలు స్వీకరించారు. అనంతరం నెల్లూరుకి చెందిన నందనవనం వేంకట సుబ్బారావు వసుమతి దంపతులు శ్రీ స్వామివారిని దర్శించుకొని శ్రీ స్వామి వారి అన్నదాన పథకానికి రూ.10,116లు విరాళంగా అందించారు. వారికి ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందించగా ఆలయ కార్యనిర్వాహణాధికారి భాగవతుల వెంకటరమణ మూర్తి,




జూనియర్ అసిస్టెంట్లు. మేడిద శ్రీను, దత్తు, శ్రీ స్వామి వారి చిత్రపటం ప్రసాదాలను అందజేశారు.

# తడి చెత్త -పొడి చెత్త వర్గీకరణ పై ప్రజలకు అవగాహన : డిడిఓ టి.రాజేశ్వరరావు

**ఆత్రేయపురం , సెప్టెంబర్ 10 , ( ప్రభాతవార్త ) :**

గ్రామంలోని ప్రజలు ప్రతి ఒక్కరూ తమ ఇంటిపరిసరాలు పరిశుభ్రత గ్రామం పరిశుభ్రంగా ఉంటుందని దాంతో ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని డివిజనల్ డవలప్ మెంట్ అధికారి, టి.రాజేశ్వరరావు అన్నారు. ఆత్రేయపురం మండల పరిధిలో వసంతవాడ గ్రామంలో బుధవారం ఎంపిడిఓ. బి.కె.ఎస్.ఎస్. వెంకట రామన్, తో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు తడిచెత్త,పొడి చెత్తను వేరు చేయడం, సక్రమంగా నిర్వహించుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు. ఇంటి స్థాయిలోనే చెత్త వర్గీకరణ చేయడం వలన గ్రామం శుభ్రంగా, ఆరోగ్యంగా మారుతుందని, పరిశుభ్రతలో ప్రతి ఒక్కరి బాధ్యతని వివరించారు. అలాగే గ్రామ అభివృద్ధిలో ప్రజల పాత్ర ఎంతో ముఖ్య




మని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు వస్తేనే శాశ్వత పరిశుభ్రత సాధ్యమవుతుందని తెలిపారు. ఈ పర్యటన ద్వారా గ్రామస్తులలో అవగాహన పెంచి, పరిశుభ్రతపై చైతన్యం కలిగించారు. అదే విధంగా వసంతవాడ గ్రామంలో జరుగుచున్న స్వమిత్వ సర్వేను పరిశీలించి పంచాయితీ కార్యదర్శి గ్రామ సచివాలయ సిబ్బందికి తగుసూచనలు జారీ చేసారు. ఈ కార్య క్రమములో వసంతవాడ గ్రామ సర్పంచ్ గాదిరాజు రామ కృష్ణంరాజు, ఇన్చార్జి యు పి ఆర్ డి చంద్రశేఖర్, పంచాయితీ కార్యదర్శి, ఎ.హరికృష్ణా రెడ్డి,గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## లాలాచెరువు, స్పిన్నింగ్ మిల్లు కాలనీలో అన్నదానం..పాల్గొన్న బత్తుల



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , సెప్టెంబర్ 10 , ( ప్రభాతవార్త ) :**

రాజానగరం మండలం, లాలాచెరువు, స్పిన్నింగ్ మిల్లు కాలనీలో బుధవారం జరిగిన మహా అన్నదాన కార్యక్రమానికి శ్రీలక్ష్మి గణపతి సేవా సమితి ప్రత్యేక ఆహ్వానం మేరకు జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా గణేశునికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వెంకటలక్ష్మి స్వయంగా భక్తు లకు తానే వడ్డించారు. భక్తకోటితో కలసి స్వామి వారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్య క్రమం లో జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.




# ఆదిత్య యూనివర్సిటీ 'వేద - 2K25' టెక్ ఫెస్ట్ పోస్టర్ విడుదల

**గండేపల్లి , సెప్టెంబర్ 10 , ( ప్రభాతవార్త ) :**

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినం ఇంజనీర్స్ డే సందర్భంగా ఈ నెల 15,16 తేదీలలో నిర్వహించనున్న "వేద – 2K 25 టెక్ ఫెస్ట్" స్టూడెంట్స్ సింపోసియం సంబంధించి పోస్టర్ ను ఆదిత్య యూనివర్సిటీ ప్రో. ఛాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి విడుదల చేసారు. రాష్ట్రవ్యాప్తంగా గల వివిధ యూనివర్సిటీ లు ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులు పాల్గొనే ఈ టెక్ ఫెస్ట్ విద్యార్థులలో గల సృజనాత్మక శక్తిని వినూత్న ఆలోచనలకూ అద్దంపట్టే చక్కటి వేదికగా నిలుస్తుం దని ఇంజనీరింగ్ లో గల వివిధ బ్రాంచ్ లతో పాటు మేనేజ్మెంట్ విద్యార్థులకు, ఫోరెన్సిక్ విద్యార్థులకు కూడా ఈ "వేద – 2కే25" లో భాగస్వామ్యం కల్పించామని డాక్టర్ సతీష్ రెడ్డి తెలిపారు. డిప్యూటీ ప్రో. ఛాన్సలర్ డా. ఎం. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ వేద –2K25 లో ప్రాజెక్ట్స్,పేపర్,పోస్టర్ ప్రెజెంటేషన్స్ తో పాటు వివిధ రకాల పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించి వివిధ బ్రాంచిలకు కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయా కమిటీ కో.ఆర్డినేటర్స్ ద్వారా రాష్ట్రంలో గల వివిధ విశ్వవిద్యాలయాలకు కళాశాలల కు మెయిల్ ద్వారా సోషల్ మీడియా ద్వారా పోస్టల్ ద్వారా వివరాలు పంపించడం జరిగిందని దూరప్రాంతాలనుండి వచ్చే వారికి వసతి భోజనం తదితర ఏర్పాట్లను చేసినట్లు వివరించారు.మరిన్ని వివరాలకు ఫోన్ :63032 41331,93914 56328 నెంబర్లకు ఫోన్ చేసి సంప్రదించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం.బి.శ్రీనివాస్, ప్రో.వైస్ ఛాన్సలర్స్ డా. ఎస్.రమాశ్రీ,డా. ఏ. రమేష్,డా. రవి తంగజన్, రిజిస్ట్రార్. డా. జి.సురేష్, వివిధ విభాగాల డీన్ లు పాల్గొన్నారు.



# శరన్నవరాత్రి వేడుకలకు శ్రీకారం

**అంబాజీపేట , సెప్టెంబర్ 10 , ( ప్రభాతవార్త ) :**

అంబాజీపేట వారపు పశువుల సంత ఆవరణలో నెలకొల్పిన శ్రీ విజయ కనకదుర్గ భక్తాంజనేయ స్వామి వారి ఆలయం వద్ద విజయదశమి వేడుకులను పురస్కరించుకుని బుధవారం పందిరి రాట ముహర్తంను చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు ధనూష్ శర్మ పర్యవేక్షణలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నెల 22 నుంచి అమ్మవారి దసరా మహోత్సవాలు ప్రారంభం కానున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అలాగే మండలంలో కె.పెదపూడి, మాచవరం,పుల్లేటికుర్రు, గంగలకుర్రు, గంగలకుర్రు అగ్రహారం, మొసలపల్లి, ఇరుసుమండ, ముక్కామల, పసుపల్లి, వక్కలంక, కముజువారిలంక, నందంపూడి ,తొండవరం, వాకలగరువు,ఇసుకపూడి, చిరతపూడి గ్రామాల్లో పందిర్లకు ముహర్తపు రాటను ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పూజలు చేసి ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్ శిరిగినీడి వెంకటేశ్వరరావు, సొసైటీ అధ్యక్షుడు అరిగెల సూరిబాబు,సూదాబత్తుల బుజ్జి, సూదాబత్తుల రవి,కొప్పినీడి ఈశ్వరరావు, అరిగెల నాని, వలవల బాబి, సూదాబత్తుల రాము ,యర్రంశెట్టి చిన పాండురంగారావు, సూదాబత్తుల రమేష్, కుంపట్ల చక్రధరరావు, సూదాబత్తుల బాలాజీ పాల్గొన్నారు.

# బొజ్జ ఐశ్వర్య అభివృద్ధి చూసి మాట్లాడు : సర్పంచ్ పెనుమాల సునీత

**అమలాపురం రూరల్ , సెప్టెంబర్ 10 , ( ప్రభాతవార్త ) :**

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా,అమలాపురం రూరల్ బండారు లంక గ్రామం పంచాయతీ వద్ద సర్పంచ్ పెనుమాల సునీత ఏడుకొం డలు విలేకరుల సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలోఆమె మాట్లా డుతూ అమలాపురం అంటే అభివృద్ధి , అభివృద్ధి అంటే ఆనందరావు అని సగౌరవంగా చెప్పగల మన్నారు. బొజ్జ ఐశ్వర్య ఏం మాట్లాడుతుందో తెలియ కుండా మాట్లాడుతుందని అసలు బండా రులంక గురించి ఆమెకు ఏమి తెలుసో తెలపాలని ఆనందరావు చేస్తున్న అభివృద్ధి కనిపించడం లేదా గత ప్రభు త్వంలో చేయలేని అభివృద్ధి ఈ ప్రభు త్వంలో



చేస్తున్నప్పుడు కళ్ళకు కట్టినట్లు కనపడుతున్న ఈదరపల్లి వంతెన, నడిపూడి వంతెనలు చూసి మాట్లాడాలన్నారు.బండారులంక గ్రామం పైన,ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు పైన విమర్శలు చేసిన బొజ్జ ఐశ్వర్య అనే మహిళ ఏ ఊరు నుంచి మాట్లాడుతుందో మాకు తెలియాలని అసలు బండారులంకలో ఆమెకు ఓటు ఉందా అని సర్పంచ్ ప్రశ్నించారు. ఎమ్మెల్యే పై విమర్శలు చేస్తున్న బొజ్జ ఐశ్వర్య పై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నామని బండారులంక మహిళలు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చింతాశంకర మూర్తి, పిచ్చుక శ్యామ్, మాజీ ఎంపిటిసి మాడా మాధవి ,కాశిన బాబి గ్రామంలోని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులు సామర్థ్యానికి అనుగుణంగా బోధన జరగాలి : రాష్ట్ర కేజీబీవీ సెక్రటరీ దేవానంద్ రెడ్డి



**శంకవరం , సెప్టెంబర్ 10 , ( ప్రభాతవార్త ) :**

విద్యార్థుల సామర్థ్యానికి అనుగుణంగా ఉపాధ్యాయులు విద్యాబోధన చేపట్టాలని తద్వారా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తారని రాష్ట్ర కేజీబీవీ సెక్రటరీ దేవానంద రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రమైన శంఖవరం లోగల కేజీబీవీ విద్యాలయాన్ని బుధవారం వారి బృందం సందర్శించారు. ఈ సందర్భంగా 7వ తరగతి విద్యార్థులకి డిక్టేషన్ పరీక్ష నిర్వహించారు.స్వయంగా జవాబు పత్రాలను మూల్యాంకనం చేసి, విద్యార్థుల ఫౌండేషనల్ లిట్రసి అండ్ న్యూమరసి నైపుణ్యాలను పరిశీలించి విశ్లేషించారు. 9వ తరగతి విద్యార్థులకు సామాజిక శాస్త్రం నుండి "దక్షిణాఫ్రికాలో వర్ణవివక్ష వ్యతిరేకంగా పోరాటం" అనే పాఠ్యాంశం ఇచ్చి, అర్ధగంట చదవ డానికి సమయం ఇచ్చారు. అనంతరం విద్యార్థులచే వారు అర్థం చేసుకున్న విషయాలను వివరిం చమన్నారు. విద్యార్థులచే ప్రశ్నలు రూపొందింపజేసి, 10, 11, 12వ తరగతి విద్యార్థులకు స్లిప్ టెస్ట్ నిర్వహించారు, ఆయనే స్వయంగా జవాబు పత్రాలను మూల్యాంకన చేసి విద్యార్థుల విద్యా ప్రమాణాలను అంచనా వేశారు. విద్యార్థుల సామర్థ్యాలకు అనుగుణంగా బోధన జరగాలని ఉపాధ్యాయులకు విలువైన సూచనలు ఇచ్చారు.పాఠశాల ఆవరణ, హాస్టళ్లు, వంటగది, ప్రయోగశాలలు, పరిశుభ్రత మరియు ఇతర వసతులను తనిఖీ చేసి, మెరుగైన నిర్వహణ మరియు కార్యాచరణకు తగిన సూచనలు అందించారు. ఆయన వెంట కేజీబీవీ ప్రత్యేక అధికారి బాలమణి అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# షాడశ రాత్రి పితృ దేవతా మహోత్సవాలు

- మానవ జీవితంపై కాకుల ప్రభావం
- మృతాత్మలకు, కాకులకు గల అవినాభావ సంబంధం
- మరణానంతరం జీవులను కాకులు ఏ విధంగా రక్షించి అనుగ్రహిస్తాయిపై కథనం



**కోనసీమ బ్యూరో , సెప్టెంబర్ 10 , ( ప్రభాతవార్త ) :**

అమలాపురం పోలీస్ పెరేడ్ గ్రౌండ్ ఎదురుగా శ్రీ సాయికృష్ణ నగర్లో గల ప్రణవనాద నిలయమునందు శ్రీ గౌతమ మహర్షి అక్షయపాత్ర ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న షోడశరాత్రి పితృదేవతా పూజా మహోత్సవాలు పురస్కరించుకుని మానవ జీవితంపై కాకుల ప్రభావం, మృతాత్మలకు కాకులకు గల అవినాభావ సంబంధం, మరణాంతరం జీవులను కాకులు ఏవిధంగా రక్షించి అనుగ్రహిస్తాయో తెలిపే ప్రత్యేక కథనం. అక్షయపాత్ర ఆధ్వర్యంలో నెలకు 60 వేల రూపాయల వ్యయంతో అమలాపురంలో రెండు వీధులలో ప్రతీరోజూ కాకులకు ఆహారాన్ని అందిస్తున్నారు. అశ్వత్థామ, బలి, వ్యాసుడు, హనుమంతుడు, విభీషణుడు, కృపాచార్యుడు, పరశురాముడు సప్త చిరంజీవులు. యుగాలు, మహాయుగాలు, మన్వంతరాలు, కల్పాలు కల్పాంతంలో ప్రళయాలకు అతీతంగా జీవించిన వారు చిరంజీవులు. కృత, త్రేతా, ద్వాపర, కలియుగాలు నాలుగు కలిసి మహాయుగం. (4,32,000 సంవత్సరాలు) డబ్బైఒక్క మహాయుగాలు ఒక మన్వంతరం. (31,10,40,000 సంవత్సరాలు) ప్రస్తుత వైవశ్వత మన్వంతరం ఏడోవ మన్వంతరం. (217,72,80,000 రెండువందల పదిహేడు కోట్ల, డబ్బైరెండు లక్షల, ఎనభై వేల సంవత్సరాలు.) సప్త చిరంజీవులే కాకుండా, కాకి రూపంలో అమరత్వం పొందిన కాకభూషుండి చిరంజీవి. వివిధ యుగాలలో 11 సార్లు రామాయణాన్ని, 16 సార్లు మహాభారతాన్ని చూసినవాడు కాకభూషుండి. రామ, రావణ యుద్ధంలో రావణుడి కుమారుడు మేఘనాదుడు నాగాస్త్రంతో రామలక్ష్మణులను బందించినప్పుడు నారదముని ఆదేశంతో రామలక్ష్మణులను నాగబంధం నుండి విడిపించాడు గరుత్మంతుడు. శ్రీరామ నామాన్ని జపించడం చేతనే మనుషులు భవబంధాల నుండి విముక్తులు అవుతారు. అంతటి మహిమాన్వితమైన శ్రీరాముడు ఒక రాక్షసుడు వేసిన నాగాస్త్రంతో రామలక్ష్మణులు బందిపబడటం గరుడుని ఆశ్చర్యానికి గురిచేసింది. కలతచెందిన గరుక్మాంతుడు రామావతారంపై కలిగిన సందేహాలను నివృత్తిచేసుకునేందుకు నారదుని వద్దకు వెళతాడు. గరుత్మంతున్ని నారదుడు బ్రహ్మదేవుని వద్దకు, బ్రహ్మదేవుడు మహాదేవుని వద్దకు, మహాదేవుడు కాకభూషుండి వద్దకు పంపిస్తారు. గరుత్మంతుడు కాకభూషుండి వద్దకు వెళ్లి ప్రణమిల్లి వచ్చిన పని వివరిస్తాడు. అనేక కృతయుగాలలో అవతరించిన శ్రీరాముడు, యుగధర్మాన్ని అనుసరించి ప్రవర్తించిన తీరును, అవతార పరమార్ధాన్ని శ్రీరామకథను వివరించి, గరుత్మంతుడిని సందేహాలను నివృత్తిచేస్తాడు కాకభూషుండి. కాకభూషుండి కాకి ఎలా అయ్యాడనే గరుత్మంతుడి ప్రశ్నకు తన కథను చెపుతాడు కాకభూషుండి. ఒకజన్మలో అయోధ్యలో జన్మించిన తాను శివభక్తుడనని, శివునిపై భక్తితో ఇతర దేవతలను నిందించేవాడినని, ఒకప్పుడు అయోధ్యలో కరువు కారణంగా ఉజ్జయిని వెళ్ళి, శివభక్తుడైన ఒక బ్రాహ్మణుడికి సేవ చేస్తూ జీవించానని చెపుతాడు. ఇతర దేవతలను నిందిస్తున్న తనకు గురువుగా ఉన్న ఆ బ్రాహ్మణుడు శ్రీరామునిపై భక్తి ఏర్పడాలని శ్రీరామకథను చెప్పటం ప్రారంభించాడని, అది తనకు నచ్చక అహంకారంతో తన గురువును అవమానించగా, శివుడు ప్రత్యక్షమై కోపంతో అతన్ని వెయ్యి జన్మలు నీచ ప్రాణులుగా జన్మించమని శపించాడు. శిష్య వాత్సల్యంతో గురువు క్షమించిగా శివుడు మాత్రం క్షమించలేదు. అప్పుడు నా గురువుదేవులు శివునికి ప్రణమిల్లి శాపప్రభావాన్ని తగ్గించమని ప్రార్ధించాడు. అందుకు అంగీకరించిన శివుడు అన్ని జన్మలలో పూర్వజన్మ స్మృతులు ఉండేలా, శ్రీరామ భక్తునిగా జీవించమని ఆశీర్వదించాడు. నా గురువు ఆదేశంతో చేసిన పాపాలకు ప్రాయశ్చిత్తం చేసుకోవాలని, శ్రీరాముని పట్ల భక్తిని పెంచుకుని లోమాష్ మహర్షి ఆశ్రమం చేరానని, రోజులు గడిచేకొద్దీ లోమాష్ మహర్షితో అనేక వాదనలు చేయటంతో ఆగ్రహించిన మహర్షి కాకిగా మారమని నన్ను శపించాడు. కాకిలామారి ఎగిరి పోయి, కైలాసంలో పరమశివుడు పార్వతీదేవికి చెప్పిన శ్రీరామకథను ప్రతీరోజూ వినేవాడిని. మహర్షి శాపం కారణంగా తన జీవితమంతా కాకిలా గడపాల్సి వచ్చింది. కొంతకాలానికి లోమాష్ మహర్షికి నాపై కరుణ కలిగి నన్ను వెనక్కి పిలిచి, రామమంత్రాన్ని ఉపదేశించి అనాయాసంగా ముక్తిని పొందే వరాన్ని కూడా ఇచ్చాడు. రామమంత్రాన్ని స్వీకరించి, తర్వాత జన్మలో కాకభూషుండి అనే పేరుతో ప్రసిద్ధి చెందానని వివరిస్తాడు. గతజన్మలో పరమశివుని నోటినుండి చెప్పిన శ్రీరామకథ స్మృతిలో ఉంటుంది. శివుడు చెప్పిన శ్రీరామనికథను అనేకమందికి చెప్పి, మరణానికి అతీతమైన జ్ఞానాన్ని అమరత్వాన్ని పొందానని గరుక్మాంతునికి వివరిస్తాడు కాకభూషుండి. పార్వతీ, పరమేశ్వరుల సంవాదమైన శ్రీరామకథను ఆధ్యాత్మ రామాయణం అంటారు. కాకభూషుండిని కాకి రూపంలో అమరత్వం పొందిన ఋషిగా, అత్యున్నత జ్ఞానవంతుడైన రామభక్తుడుగా, కాల నియమాలను దాటి ప్రతీ యుగానికి సాక్షిగా, పితృలోక రహస్యాలు తెలిసినవానిగా, కాకులకు మాత్రమే కాదు మరణించిన పూర్వీకులకు, జీవులకు మధ్య వారధిగా, పితృపక్షంలో కాకికి ప్రత్యేక ప్రాముఖ్యత ఇవ్వబడింది. పితృపక్ష సమయంలో కాకులకు ఆహారం పెట్టడం వలన ఆ ఆహారం నేరుగా పితృలోకం చేరుతుందిని, మహాలయం పూర్వీకులకు సంతృప్తినిచ్చేదిగా గరుడపురాణం పేర్కొంది. కాకభూషుండిని కాలానికి అతీతమైన దైవికశక్తిగా, అద్వైతానికి, బ్రహ్మ జ్ఞానానికి ప్రతిరూపమైన మహర్షిగా, అనేక యుగాలుగా కాలచక్ర రహస్యాలు తెలిసిన కాలాతీత సాక్షిగా, అమరత్వం కలిగిన మొట్టమొదటి చిరంజీవిగా గరుడపురాణం, ఇతర అనేక గ్రంథాలు అభివర్ణించాయి.

శ్రీరామ భక్తితో మోక్షాన్ని పొందిన కాకభూశుండి కాకి రూపంతోనే శ్రీరామున్ని దర్శిం చాలని, శ్రీరాముడు పృధ్విపై అవతరించిన ప్రతీసారి నీలగిరి పర్వతం నుండి ఎగురుకుని అయోధ్య చేరుకుంటాడు. శ్రీరాముని చిన్నతనంలో ఆటపాటలను చూస్తూ మురిసిపోతూ ఉండగా ఒకసారి శ్రీరాముని నోట్లో నక్షత్ర మండలాలను, అనేక బ్రహ్మాండాలను, అనంత విశ్వాన్ని చూసి శుద్ధబ్రహ్మ పరాత్పరునిగా, కాలాత్మక పరమేశ్వరునిగా దర్శించి శ్రీరామన్ని శరణు వేడుతాడు. శ్రీరాముడు కాకభూశుండిని ఏమి కావాలో కోరుకోమనగా, నిరంతరం రామునిపై భక్తి ఉండేలా వరం కోరుకున్నాడు. కాకభూశుండి నిర్మలమైన భక్తికి సంతోషించిన శ్రీరాముడు, కాలాన్ని అధిగమించే మరణంలేని అమరాజీవిగా, కల్పాలకు యుగాలకు అతీతంగా ఎప్పటికీ చిరంజీవిగా ఉంటాడని, అనేక యుగాలు ముందుకు, అనేక యుగాలు వెనకకు తన ఇష్ట ప్రకారం ( Time Traveler ) ప్రయాణించే శక్తిని అనుగ్రహిస్తాడు.

మిగిలిన భాగం ఎనిమిదవ పేజీలో

# రైతులు అపోహలకు గురి కావద్దు

**- వరి సాగుకు అవసరమైన యూరియా నిల్వలు సిద్ధం**



**రావులపాలెం , సెప్టెంబర్ 10 , ( ప్రభాతవార్త ) :**
రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం యూరియా సరఫరా చేస్తోందని లేనిపోని అపోహలకు గురికావద్దని మండల ప్రత్యేక అధికారి, ఆలమూరు ఎడిఏ సి.హెచ్. కె.వి.చౌదరి స్పష్టం చేసారు.రావులపాలెం మండలంలో యూరియా ఎరువుల నిల్వలపై బుధవారం రావులపాలెం పంచాయతీ కార్యాలయం వద్ద రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా చౌదరి మాట్లాడుతూ మండల పరిధిలో 4570 ఎకరాల్లో రైతులు వరి సాగు చేస్తుండగా దీనికి 698 మెట్రిక్ టన్నుల యూరియా అవసరమన్నారు. ఇప్పటికే 668 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిం దన్నారు. అలాగే అవసరానికి మించి ఎరువులు కొనుగోలు చేసి నిల్వ ఉంచుకోవలసిన అవసరం కూడా లేదన్నారు.
ఎవరికి ఎప్పుడు కావల్సినా ఎరువులు సిద్ధంగా ఉన్నాయని దీనిపై మండల పరిధిలోని 16 రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి, మండల వ్యవసాయ శాఖ అధికారిణి ఎస్.లావణ్య, డిప్యూటీ తహశీల్దార్ ఎన్.శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి ఎల్.దుర్గాప్రసాద్, సచివాలయ హార్టికల్చర్ అసిస్టెంట్ కొత్తపల్లి సత్య కళ్యాణి, రైతులు పాల్గొన్నారు.

# రావులపాలెంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**రావులపాలెం , సెప్టెంబర్ 10 , ( ప్రభాతవార్త ) :**
గత వైసీపీ ప్రభుత్వంలో ప్రతి పథకానికి, చివరకు పాసు పుస్తకాల మీద కూడా జగన్ తమ పార్టీ రంగులు, ఫోటోలు వేసుకునే దుస్థితి ఉండేదని, అయితే నేడు కూటమి ప్రభుత్వం కేవలం ప్రభుత్వ అధికారిక చిహ్నంతోనే సేవలు అందిస్తూ ఆదర్శవంతమైన పాలన సాగిస్తోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం శెట్టిబలిజ రామాలయం వద్ద బుధవారం ఆయన ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజలకు



మెరుగైన సేవలు అందించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అందులో భాగంగా ప్రజలు సులభంగా రేషన్ సరుకులు పొందేందుకు ఈ స్మార్ట్ కార్డులు ప్రవేశ పెట్టిందన్నారు.కేవలం రేషన్ కోసమే కాకుండా భవిష్యత్తులో మరిన్ని సేవలు అందించేందుకు ఈ స్మార్ట్ కార్డులు ఉపయోగపడతాయని, రాష్ట్రంలో 1.46 కోట్ల కుటుంబాలకు, కొత్తపేట నియోజకవర్గంలో 92,151 కుటుంబాలకు ఈ స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అలాగే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నియోజకవర్గంలో కొత్తగా సుమారు 10 వేల కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేసామన్నారు. డెబిట్, క్రెడిట్ కార్డుల మాదిరిగానే ఇప్పుడు అందిస్తున్న ఈ స్మార్ట్ కార్డులను సైతం పర్సులో పెట్టుకుని ఎక్కడికైనా తీసుకుని వెళ్లవచ్చని, రాష్ట్రంలో ఎక్కడ ఉన్నా ఈ కార్డుతో రేషన్ సరుకులు పొందవచ్చన్నారు. అత్యవసర సమయాల్లో అధికారిక ఐడీ కార్డులాగా ఈ కార్డులు ఉపయోగపడ తాయన్నారు. ఈ కార్యక్రమంలో నియోజ కవర్గ సి.వి.ఏ.పీ ప్రత్యేక అధికారి బి.వి రమణ, టీడీపీ నాయకులు కె వి సత్య నారాయణ రెడ్డి, గుత్తుల పట్టాభి రామారావు, కొప్పిశెట్టి ప్రసాద్, కేతా శ్రీనివాసరావు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను త్వరిత గతిన పూర్తి చేయాలి

**- ఈఓ, ఉప కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు**
**- స్వామివారి ఒక్కరోజు ఆదాయం రూ. 4లక్షలు**



**ఆత్రేయపురం , సెప్టెంబర్ 10 , ( ప్రభాతవార్త ) :**
ఏడువారాల వెంకన్నగా ప్రసిద్ధి చెందిన కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి బుధవారం వేలాదిగా భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయం శ్రీ లక్ష్మి ఐశ్వర్య హెూమం, మేలుకొలుపు వసంతం మండపంలో అష్టోత్తర శతనామావళి, నిత్య కళ్యాణం, గోపూజ, బాల భోగం, నివేదన, తదితర కార్యక్రమాలను అర్చకులు ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదాలు స్వీకరించారు. ఆలయానికి ప్రతి శనివారం భక్తుల రద్దీ దృష్ట్యా నూతనంగా రూ, 59క్యూ లైన్లు పనులు,కోనేరు వద్ద నిర్మి స్తున్న సిసి రోడ్ పనుల ను, పిఆర్ఓ ఆఫీసు వద్ద నూతన జల ప్రసాద కౌంటర్ ఏర్పాటు పనులను డిప్యూటీ కమీషనర్, ఈఓ, నల్లం సూర్య చక్రదరరావు పరిశీలించారు. పనులన్నీ త్వరతగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.స్వామి వారికి వివిధ సేవల ద్వారా రూ, 4.లక్షల 704లు ఆదాయం సమకూరినట్లు దేవస్థానం అధికారులు ఒక ప్రకటన ద్వారా తెలియజేసారు.



# దోమల నివారణకు ఎబెట్ మందు స్ప్రే



**మామిడికుదురు,సెప్టెంబర్ 10,( ప్రభాతవార్త )**
దోమలు వ్యాప్తి చెందకుండా నివారించేం దుకు పాశర్లపూడి,ఆదుర్రు చివారు మోరిపోలం గ్రామాల్లో బుధవారం ఎబెట్ మందు స్ప్రే చేయించారు. నీరు నిల్వ ఉన్న ప్రాంతాలతో పాటు మురుగు నీటి గుంటల్లో ఎబెట్ ద్రావణాన్ని పిచకారి చేశారు. ప్రాణాంతకమైన మలేరియా ,డెంగ్యూ వంటి వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు పంచాయతీ కార్యదర్శిలు బివివి సత్యనారాయణ ,వాసు లు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో సర్పం చ్లు కొనుకు ప్రేమజ్యోతి,బళ్ల శ్రీనివాసరావు ,ఎఎన్ఎం నాగలక్ష్మి,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సబ్ జూనియర్ సఫక్ తక్రా పోటీలకు ఎంపికైన అంబాజీపేట విద్యార్థినిలు

**అంబాజీపేట , సెప్టెంబర్ 10 , ( ప్రభాతవార్త ) :**
అంబాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థిలు 28వ సబ్ జూనియర్ సఫక్తక్రా పోటీలకు ఎంపికయ్యారు. అమలాపురంలో సోమవారం జరిగిన ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అండర్ - 13 (సబ్ జూనియర్స్) జట్టుకు పాఠశాలకు చెందిన కె.జానికీ, జి.కావ్య, డి.నాగశ్రీ, ఎన్.గీతికలు ఎంపికయ్యారని పాఠశాల హెచ్ఎం కె.సాయిరామ్, పీడీ కె.ఆదిలక్ష్మిలు బుధవారం తెలిపారు. అనంతపురం జిల్లా



ఉరవ కొండలో 13న నుండి 14 వరకు జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు వీరు ప్రాతినిధ్యం వహించనున్నారు. వీరిని పాఠశాల పీఈటీలు ఎ.ఉమామహేశ్వరరావు, అందే సూర్యకుమారి, పాఠశాల ఉపాధ్యాయులు బి.ఎస్.ఎన్.మూర్తి, ఎస్ఎంసీ సభ్యులు అభినందించారు.

# ట్రాన్స్ ఫార్మర్ల ఏర్పాటుతో సమస్యలు పరిష్కారం



**మామిడికుదురు , సెప్టెంబర్ 10 , ( ప్రభాతవార్త ) :**
ట్రాన్స్ ఫార్మర్ల ఏర్పాటుతో ఎంతో కాలంగా ఎదుర్కొంటున్న లో ఓల్టేజ్ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని నగరం విద్యుత్ సబ్ స్టేషన్ జేఈ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు.నగరం గ్రామంలోని ఈదరాడ కాలువగట్టు రోడ్డు, పెదపట్నం రోడ్డులో ఏర్పాటు చేసిన రెండు ట్రాన్స్ ఫార్మర్లను జేఈ బుధవారం ప్రారంభించారు.వినియోగ దారులకు మెరుగైన విద్యుత్ ను అందించడమే తమ లక్ష్యం అన్నారు.ప్రజా ప్రతినిధుల చొరవతో విద్యుత్ సమస్యలు పరిష్కారం అవుతున్నాయన్నారు.స్థానికులు జాలెం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు

# పేకాట శిబిరంపై పోలీసులు దాడి...6 గురు జూదరులు అరెస్ట్

**ఆత్రేయపురం,సెప్టెంబర్ 10 , ( ప్రభాతవార్త )**
పేకాడుతున్నారన్న ముందస్తు సమాచారంపై ఆత్రేయపురం గ్రామ శివారులో పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేసి 6 గురు వ్యక్తులను అరెస్ట్ చేసి వారు వద్ద నుండి రూ. 4200 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై ఎస్ రాము తెలిపారు. వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# భద్రత నియమాలు పాటించని వాహనాలపై 14 కేసులు నమోదు : ఎంవిఐ. శ్రీనివాస్



**రౌతులపూడి , సెప్టెంబర్ 10 , ( ప్రభాతవార్త ) :**
అధిక వేగంతో భద్రత నియమాలు పాటించకుండా రౌతులపూడి నుండి తేటగుంట రోడ్ లో తిరుగుచున్న నల్లరాయి లారీలపై14 కేసులు నమోదు చేసిరూ 85వేలు జరినామా విదిం చడం జరిగిందని కత్తిపూడి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ లారీలపై ఇకనుండి నిరంతరం నిఘా పెట్టి కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఎటువంటి అనుమతులు లేని ఒక లారీని సీజ్ చేసామన్నారు.

# చట్ట వ్యతిరేఖ శక్తులపై 28 టీములతో ఉక్కు పాదం

**- రాత్రిపూట రోడ్లపై తిరుగుతున్న వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు**
**- తూర్పుగోదావరి జిల్లా ఎస్పీడి. నరసింహ కిషోర్**

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , సెప్టెంబర్ 10 , ( ప్రభాతవార్త ) :**
జిల్లాలో ఎన్ఫోర్స్మెంట్ విధులలో భాగంగా, నేర నియంత్రణ చేస్తూ, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, శాంతిభద్రతల పరిరక్షణ చేయాలని జిల్లా ఎస్పీ శ్రీ డి. నరసింహ కిషోర్ జిల్లా పోలీసులకు ఇచ్చిన ఆదేశాల మేరకు పగడ్బందీగా అమలు చేయడమైనది. జిల్లా వ్యాప్తంగా ఆయా సి.ఐ లు,ఎస్సై ల ఆధ్వర్యంలో పోలీసులు రహదారుల పై వాహనాల తనిఖీలు, డ్రంకెన్ డ్రైవ్ మరియు ఒపెన్ డ్రింకింగ్ ల పై నిఘా వేసి చర్యలు చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా గత రాత్రి 1,100 వాహనాలను తనిఖీ చేసి, రికార్డులు సరిగా లేని వాహనాలపై 90 కేసులు నమోదు చేసినారు. డ్రంకెన్ డ్రైవ్,మద్యం సేవించి వాహనాలు నడిపిన వారి పై 23 డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. ఒపెన్ డ్రింకింగ్,బహిరంగంగా మద్యం సేవిస్తున్న వారి పై 110 ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు చేశామని జిల్లా ఎస్పీ తెలిపారు. చట్టాన్ని అతిక్రమిస్తే ఎంతటి వారి పైన అయినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ హెచ్చరించారు.

# ఆళ్ళ గోవిందు ను పరామర్శించిన మాజీ ఎంపీ మురళీమోహన్

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో , సెప్టెంబర్ 10 , ( ప్రభాతవార్త ) :**
తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఆళ్ల గోవిందు తల్లి ఆళ్ల వీర రాఘవులు ఇటీవలే మరణించడంతో బుధవారం రాజమండ్రి మాజీ పార్లమెంటు సభ్యులు, ప్రముఖ సినీనటులు మాగంటి మురళీమోహన్, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, గండేపల్లి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతుల మోహన్ రావు తో కలిసి ఆళ్ల గోవిందు కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి వీర రాఘవ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మెడిసిఫ్ ఎమర్జెన్సీ మల్టీ సూపర్



స్పెషాలిటీ హాస్పిటల్ ఆర్థోపెటిక్ సర్జన్ డాక్టర్ నరేష్, బోళ్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు స్వచ్ఛంద ఉపాధ్యాయులకు శిక్షణ

**రౌతులపూడి , సెప్టెంబర్ 10 , ( ప్రభాతవార్త ) :**
ఉల్లాస్ అక్షరాంధ్ర కార్యక్రమానికి నియమితులైన 190 మంది స్వచ్ఛంద ఉపాధ్యాయులకు నేడు మండల పరిషత్ కార్యాలయం నందు రెండవ విడత శిక్షణ కార్యక్రమం నిర్వహింపబడుతుంద ని ఎండిఓ జి శివరామకృష్ణయ్య తెలిపారు. నిరక్షరాస్యులైన వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడానికి ఈ కార్యక్రమం జరుగు తుం దన్నారు. జిల్లా అధికారి ఆధ్వర్యంలో శిక్షణ ఇస్తారన్నారు.

# షాడశ రాత్రి పిత్రు దేవతా మహోత్సవాలు

ఏడవ పేజీ తరువాయి

ప్రాణాయామం, శ్వాస నియంత్రణ ద్వారా స్థిరత్వాన్ని ఎలా పొందాలో, హృదయం నుండి ఉద్భవించే ప్రాణశక్తి శరీరానికి ఎలా వ్యాపిస్తుందో, ప్రాణవాయువుకు వ్యతిరేక దిశలో కదిలే అపానవాయువును నిలుపుదల చేసి కుంభకంపై పట్టు సాధించడం వల్ల మనస్సు నిశ్చలమై స్వీయ (బ్రహ్మ) సాక్షాత్కారం లభిస్తుంది. అదే విముక్తి, అదే మోక్షమని యోగవాశిష్టంలో, గరుడపురాణం, ఆధ్యాత్మరామాయణం, గోస్వామి తులసీదాసు రామచరితమానస్ మరియు ఇతర పురాణములలో వివరిస్తాడు కాకభూశుండి. భూమిమీద గొప్పభక్తి మార్గం ఏది అని సందేహం కలిగినప్పుడు, గరుత్మంతునికి కాకభూశుండికి మధ్య జరిగిన సంభాషణే రామాయణమని కాకభూశుండి, జ్ఞానవంతుడైన గురువుగా, జీవించి ఉండగానే విముక్తి పొందినవానిగా కోరికలను తీర్చే కల్పవృక్షం అతని నివాసంగా, విశ్వ విధ్వంసాలకు అభేద్యమైన, అచంచలమైన శుద్ధ చైతన్యమే కాకభూషుండిగా తులసీదాసు రామచరితమానస్‌లో అభివర్ణించారు. మరుతుడు చేస్తున్న సత్రయాగానికి దేవతలు, దిక్పాలకులు వస్తారు. ఇది తెలిసి రావణుడు అక్కడకు చేరుకోగా, దేవతలు రకరకాల పక్షులగా మారి రావణుడు నుండి తప్పించుకుని ఎగిరిపోతారు. ఒంటరిగా మిగిలి ఉన్న యమధర్మరాజుని చూసిన కాకి, తక్షణం తన రూపం ధరించమని ప్రార్థిస్తుంది. కాకి ప్రార్థన మన్నించి కాకి రూపాన్ని ధరించి ఎగిరిపోతాడు యముడు. అప్పటి నుండి కాకి యమునికి వాహనమై ధర్మదేవత అయ్యింది. ఆపత్కాలంలో తనకు చేసిన సహాయానికి కాకులకు రోగాలేవీ రావని, చిరాయువులై ఉంటాయని, మరణించిన వారికి సమర్పించే పిండాలను కాకులు తింటే యమలోకంలో నరకబాధలు ఉండవని, గతించిన జీవాత్మలతో సంప్రదింపులు జరిపి మరుజన్మకు మరలిపోయేందుకు మార్గనిర్దేశం చేయగల అతీంద్రియ శక్తిని కాకులకు ప్రసాదించి కాకిజాతిని అనుగ్రహించాడు యమధర్మరాజు. వివిధ దేవతలకు వాహనాలైన పక్షులు, జంతువులు ప్రాకృతిక శక్తులను కలిగి, సాధకులకు దేవతలకు మధ్య వారధిగా, వాహకాలుగా పనిచేస్తాయి. పక్షులలో కాకి ధర్మదేవత యమధర్మరాజుకి, రోగాలను, కష్టాలను తరిమికొట్టే ధూమావతి అమ్మవారికి మరియు పాపాలకు దండన విధించి, ఈతిబాధలను అనుభవింపచేసి, వైరాగ్యాన్ని అనుగ్రహించే కర్మదేవత శనీశ్వరునికి కాకి వాహనమైయ్యింది. వందల రకాల ఆహార పదార్థాలను స్వీకరించి మాలిన్యాన్ని నివారించే కాకులు విషాలను సైతం హరించుకుంటాయి. యమధర్మరాజు ఇచ్చిన వరం వల్ల కాకులకు రోగాలే రావు. ధూమావతి మంత్రంతో, కొన్ని తాంత్రిక పక్రియలతో రోగులు కాకులకు ఆహారాన్ని పెడితే, ఆ ఆహారాన్ని తిని వారి రోగాలను హరిస్తాయి. పాపాలను హరించే కాకులు, పాపాలకు ప్రతీకలు కూడా. కాకులకు ప్రతీరోజూ ఆహారం అందిస్తే పాపాలు నశిస్తాయి, శనిభగవానుని వక్రదృష్టి నుండి రక్షణ లభిస్తుంది. ప్రతికూల శక్తులు మనలను వెనక్కి నెడుతున్నప్పుడు దుష్ట శక్తులను నిరోధించగలిగే సామర్థ్యాన్ని కలిగిన కాకులు వాటిని తరిమి వేయటంలోను, పకృతి యొక్క యదార్థ స్వరూపాన్ని, జీవుని యొక్క స్వస్వరూపాన్ని చూడకుండా నిరోధిస్తున్న భ్రమలను తొలగించటంలోనూ కాకులు సహాయపడతాయి. జీవితంలో భౌతిక, శారీరక, మానసిక, అంతర్గత మార్పుల వల్ల గందరగోళానికి గురైనప్పుడు, మన చుట్టూ జరుగుతున్న పరిణామాలపై శ్రద్ధ వహించమని కాకులు మనలను హెచ్చరిస్తాయి. మానవులలో పైకి కనిపించని అంతర్దృష్టిని వికసింపచేసి, మానసిక భావోద్వేగాల సమస్యలను పరిష్కరించి, ఆధ్యాత్మిక మార్గంలో పయనించటానికి కాకులు మనకు తోడ్పడతాయి. అత్యంత తెలివైన, సూక్ష్మ అంశాలను సైతం గ్రహించగల కాకులు పకృతి అందించే సందేశాలపై మార్గనిర్దేశం చేయటానికి పరమాత్మునిచే పంపబడిన ఆధ్యాత్మిక దేవదూతలు, మృత్యు దేవత యమధర్మరాజుకు ప్రతినిధులు. జీవితానికి మరియు మరణానికి మధ్య మధ్యవర్తి కాకులు. మరణించిన మనిషి యొక్క ప్రేతాత్మను ఆవహించి, శ్రాద్ధకర్మలలో సమర్పించిన పిండాన్ని ఆరగించి, పితృలకు, పితృదేవతలకు సంతృప్తినిస్తుంది కాకి. కాకి అరిస్తే చుట్టాలు రావటమే కాదు, ఈ లోకంలో లేని మన చుట్టాలను (జ్ఞాతులను) పరలోకం నుండి తన రూపంలో తీసుకువస్తుంది కాకి. మరణించిన వారికి నిర్వహించే పిండప్రదాన, శ్రాద్ధకర్మలలో ఆహార పదార్థములను కాకి తినకపోతే, మరణించిన వారికి ఇష్టమైన ఆహార పదార్థములు పెట్టి, గతించిన వారి చివరి కోరిక, లేదా తీరని కోరికలను తాము నెరవేర్చుతామని చెప్పి అక్కడ ఉన్నవారు నమస్కరించుకుంటే, మరణించిన జీవాత్మ ఆవహించిన కాకి సంతృప్తిచెంది అక్కడున్న ఆహార పదార్థములను ఆరగిస్తుంది. ఆ తరువాతే మిగిలిన కాకులు ఆహారాన్ని స్వీకరిస్తాయనే విషయం అందరికీ తెలిసినదే. అల్పజీవి అని కాకిని తేలికగా చూడకండి, మీకు వీలైనంత ఆహారాన్ని కాకులకు అందించి కష్టాలను, బాధలను తొలగించుకుని సుఖసంతోషాలతో జీవించండి. గతించిన మన పూర్వీకులు ఏదైనా పెద్దపక్షిగా కాకుండా అల్పపక్షి కాకులుగా ఎందుకు మారారు? మహాలయపక్షంలో కాకులకు ఆహారం ఎందుకు పెట్టాలి ? అని భక్తుడొకరు కంచిపరమాచార్య చంద్రశేఖరేంద్ర సరస్వతి మహాస్వామి వారిని అడిగారు. శ్రీ స్వామివారు చిరునవ్వు నవ్వి ఇలా చెప్పారు. సృష్టిలో ఏ ప్రాణినైనా మనం అవి చేసే శబ్దాలతో, అరిచే అరుపులతో పిలుస్తామా ? పిల్లిని మ్యావ్ అని, చిలుకని కికి అని పిలుస్తామా ? లేదే.! కాకిని మాత్రమే దాని అరుపుతో పిలుస్తాము. అదే దాని ప్రత్యేకత. కాకిని తమిళంలో 'కాకా' అని పిలుస్తాము. కా అంటే కాపాడు, రక్షించు అని అర్థం. కాకులు పితృదేవతా స్వరూపం కనుక పితృదేవతలు కాకి రూపంలో వస్తారు. నువ్వు కాకికి ఆహారం పెట్టి 'కా కా' అని పిలిస్తే కాపాడి, రక్షించు అని పితృదేవతలని ప్రార్థించటం. కాకి ఏది పడితే అది తిటుందని నువ్వు అల్పపక్షి అంటున్నావు. కోళ్ళు ఒక్కొక్కసారి సరైన సమయానికి లేవవు. కాకి బ్రహ్మముహూర్తంలో లేచి, కా కా అని అరుస్తూ, నీ జపానికి, పూజకు సరైన సమయమని నిద్రలేపుతుంది. కాకికి ఆహరం దొరికితే ఆ ఆహారాన్ని పంచుకు తిందామని ఇతర కాకులను పిలుస్తుంది. ఆరోజు జరిగిన అన్ని విషయాలు భగవంతునికి నివేదించి, కృతజ్ఞతగా కా కా అని అరుస్తూ సాయంత్రం గూటికి చేరుతుంది. కాకులు సూర్యాస్తమయం తరువాత ఏమీ తినవు. వేరే ఏ ప్రాణుల్లో కనపడని ప్రత్యేక లక్షణాలను కాకి మనకు నేర్పుతుంది. మహాలయంలోనే కాదు, ప్రతిరోజూ కాకికి ఆహారం పెట్టాలి. నువ్వు పెట్టిన ఆహారాన్ని చూడగానే కాకి ఎంతో సంతోషంగా ఆహారాన్ని స్వీకరిస్తుంది. కాకి తినడం చూడడం వల్ల నువ్వు కూడా సంతోషాన్ని పొందుతావు. కనుక ఇరువురు ఆనందంగా ఉంటారు. ఇద్దరూ భగవత్ స్వరూపులే ! అని కాకి మనకు అద్వైతాన్ని నేర్పుతుంది. అందుచేతనే కాకి అల్పప్రాణి కానే కాదు. మనమందరం ఇది తెలుకుని మన పూర్వీకుల ఆశీస్సులు పొందుదాము.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408.
RNI No.64863/96,"Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps